# సత్తుపల్లి నియోజకవర్గం అంటేనే నాకు ఎంతో ప్రేమ




సత్తుపల్లి పట్టణం/జనవరి 10(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి నియోజకవర్గం అంటేనే నాకు ఎంతో ప్రేమ,ఇష్టంమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం సత్తుపల్లి లో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి తుమ్మల

తనకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి నియోజకవర్గం అంటే తనకు ప్రేమ ఇష్టం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి తనకు సత్తుపల్లి ప్రాంతం పై ఉన్న ప్రేమను చాటుకున్నారు. కాకర్లపల్లి గ్రామంలోప్రాథమిక వ్యవసాయం పరపతి సంఘము నూతన బిల్డింగ్ ఓపినింగ్ కార్యక్రమంలో పాల్గొని మంత్రి తుమ్మల ప్రసంగించారు. తాను జిల్లాలో ఏ నియోజకవర్గంలో నుంచి ప్రాతినిధ్యం వహించిన సత్తుపల్లి అంటే తనకు ఎంతో ఇష్టమని సత్తుపల్లి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండటమే తన లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.వచ్చే ఉగాది కల్లా వేంసూరు మండలంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామన్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి గోదావరి జలాలను అందించటమే తన రాజకీయ లక్ష్యమనితెలిపారు. జాతీయ రహదారిలో కూడా సత్తుపల్లి కి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

# మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్యయత్నం



రాయపర్తి/జనవరి 10(జర్నలిస్ట్ వార్త):

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన గూబ వెంకటేష్ (30) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.అదే గ్రామ శివారు దరియా తండాకు చెందిన సుజాత ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.గత సంవత్సర కాలముగా మధ్యానికి బానిసై తరచూ తన తండ్రి తో రోజు గొడవపడేవాడని గురువారం రాత్రి మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్య పని చేసిన మొత్తం డబ్బులను తాగుతున్నావని కుటుంబం ఎలా నడుస్తుందని,ఇలా చేస్తే ఎలా అని ఒక్కదాని సంపాదనతో కుటుంబం ఎలా గడుస్తుందని తండ్రి మందలించడంతో దీంతో జీవితం పై విరక్తి చెంది అందరు నిద్రించాక రాత్రి సుమారు 10 గంటల తర్వాత ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడని తన కోడలు లేచి చూసి ఇల్లంతా వెతకగా ఫ్యాన్ కు వేలాడుతూ కనిపించాడని దీంతో ఇరుగు పొరుగు వారిని పిలిచి కిందికి దించగా అప్పటికే చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని,మృతుని కి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుని తండ్రి గూబ నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.

## విస్డం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



పర్వతగిరి/జనవరి10,(జర్నలిస్టు వార్త) సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విస్డం పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు ప్రజలు జరుపుకునే పండుగలలో సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైనదని, పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ వివరించారు. పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రంగవల్లి, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి, మొదటి ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు, పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. విద్యార్థినిలు వివిధ రకాలైన రంగులతో, గొబ్బెమ్మలతో సంక్రాంతి విశిష్టతను తెలిపే ముగ్గులు వేయడం ఆకట్టుకుంది,పిల్లలు హరిదాసు వేషధారణతో అలరించారు. ఈ వేడుకలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## జాతర ఏర్పాట్లు పరిశీలించిన దేవాదాయ, ధర్మాదాయ సంయుక్త కమిషనర్ ఏం. రామకృష్ణారావు



ఐనవోలు/జనవరి 9,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామిని శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఏం రామకృష్ణారావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలో 2025 సంవత్సరం జాతరకు సంబంధించి నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం జాతరకు వచ్చే భక్తులకు జాతరలో ఈసారి ఏర్పాటు చేస్తున్న నూతన విధానాలు, శాఖల సౌకర్యాలపై వారికి వివరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇలాంటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం విశేషమన్నారు. త్రాగునీరు, ముఖ్యంగా క్యూలైన్లు ఏర్పాటు పటిష్టంగా ఏర్పాటు చేయడం గమనించిన సంయుక్త కమిషనర్ వారిని అభినందించారు. వారి వెంట దేవాలయం కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం

### -ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి/ జనవరి 10(జర్నలిస్ట్ వార్త): శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో రాయపర్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ శారీరక, మానసిక దృఢత్వాన్ని క్రీడలు దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను,క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలిక తీసివేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని,ఓడినవారు గెలుపు కోసం ప్రయత్నించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,పాలకుర్తి సోమనాద ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రేడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, జిల్లా నాయకులు గబ్బేట బాబు,మండల నాయకులు,మచ్చ నిల్లయ్య,గోవర్ధన్ రెడ్డి ,వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పుల్లూరు దామోదర్ రెడ్డి,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బండి రాజేంద్రప్రసాద్,మచ్చ నిల్లయ్య,గోవర్ధన్ రెడ్డి, కోతి వీరన్న, గారే బిక్షపతి,ఉల్లెంగుల యాదగిరి, మల్యాల నరసింహమూర్తి,ఎస్కే రఫీ,చిట్యాల వెంకన్న,దేదావత్ రామ,పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఫెరోజ్,గిరిగాని వేణు, ఎనగందుల సంతోష్,అశోక్, బక్కతట్ల శేఖర్, గుగులోతు నరేందర్,నగేష్,కమలాకర్ నాగరాజు,క్రీడాకారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



నలగొండ/జనవరి10(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అన్నారు.శుక్రవారం మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ లో దాతల సహకారంతో విద్యార్థులకు టై, బ్యాడ్జి,బెల్టుల పంపిణీ, మిని గ్రీన్ గార్డెన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్నికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ముఖ్య అతిధి గా హాజరై ప్రారంభించి మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాన్ని కల్పిస్తుంది అన్నారు. దాతలు ముందుకొచ్చి పాఠశాలకు సహకరిస్తున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు .ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని చదువుకోవాలని, పాఠశాల విద్య కీలకమైనదని ఐక్యతకోసం టై,బ్యాడ్జి, బెల్టులు సౌకర్యం కల్పించిన ప్రధానోపాధ్యాయునికి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులలో అన్ని రకాల అభివృద్ధి క్రమశిక్షణకు మారుపేరు అని అన్నారు.

సహకరించిన దాతలు 1),బేబి రాణి రెండు మోటార్లు 40,000/-

2).కుర్ర కాంతి-కృష్ణ కాంత్ నాయక్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గేట్ ఏర్పాటు కు 16,000/-

3), టై, బ్యాడ్జీ, బెల్టులు కోసం సూర్య రామారావు డయోగ్నస్టిక్ వారు

కుర్ర కాంతి-కృష్ణ కాంత్ నాయక్

డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆర్థో సంయుక్తంగా45000/-.

4), కే పరశురాములు జిహెచ్ఎం, ఎం శారద బాయి సా , బి. జనార్ధన్ రెడ్డి పీడీ సంయుక్తంగా 15000/- ల మైక్ బహూకరించినారు

5), గుడపురి లక్ష్మణ్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు వాకర్స్ అసోసియేషన్ ద్వారా 50 మొక్కలు

6).జీ .గాంధీ వినాయక హాస్పిటల్ వారు 5000/- గార్డెన్ ఫినిషింగ్,

7), అదేవిధంగా పాఠశాలలోని నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులు జానయ్య, లక్ష్మయ్య, స్వామి, మీనా, జంగయ్య, భవాని మినరల్ ప్లాంట్ రిపేర్ కొరకు 30,000/- బహుకరించినారు వారందరికీ సబ్ కలెక్టర్ ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఏం ఆర్ ఓ హరి బాబు,ఏం ఈ ఓ బాలు నాయక్,17 వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్, కౌన్సిలర్ నర్సిరెడ్డి,ఏ ఏ పి సి చైర్మన్ భవాని, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, ధావుర్యా,సంతోష్, అనిత జ్యోతి, ధన లక్ష్మీ, అశ్విని, స్పందన, వెంకటరమణారెడ్డి,బెబి రాణి, వినోద, కాంతయ్య,కరుణాకర్, పద్మావతి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య, స్వామి, మీనా, భవాని,సీమా, నస్రీన్, ధనమ్మ,పేరయ్య, లక్ష్మీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఊరికి రోడ్డు లేదు

**- రాకపోకలకు కష్టంగా మారిన పరిస్థితి - నిరంతరం స్థానికులకు తప్పని తిప్పలు**





భద్రాద్రి కొత్తగూడెం/జనవరి 10,(జర్నలిస్ట్ వార్త): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మారెప్పగూడెం పంచాయతీ జలవాగు గ్రామంలో శుక్రవారం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు పర్యటించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా నాయకులు తంబళ్ల రవి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో మెటల్ రోడ్డు పోసి, రోడ్డు పనులు పూర్తి చేయకుండా అర్ధాంతరంగా వదిలేశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు రోడ్డు సౌకర్యం లేక అటువైపుగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు దారి కష్టాలు పడుతున్నారని, రోడ్డు పనులు పూర్తి స్థానిక ప్రజలకు రాకపోకల మధ్య అంతరాయం ఏర్పడకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలనే ప్రస్తావన తీసుకు వచ్చిన సందర్భాలేకపోవడం దుర్మార్గమని తుడుం దెబ్బ నాయకులు భావిస్తున్నారు. అటువైపుగా వెళ్లాలంటే ఇరు గ్రామాలకు సంబంధించిన ప్రజలకు ఆ దారి సమస్యగా మారిందని చెబుతున్నారు.ఆ దారి పొడవునా కంకర రాళ్లు తేలి ప్రజల్ని అనేక బాధలు పడుతున్నాయి. చాలాసార్లు వాహనదారులు ప్రయాణం చేస్తూ జారిపడిన సందర్భాలు ఉన్నాయని అంటున్నారు. అదృష్టవశాత్తు ప్రాణనష్టం మాత్రమే జరగలేదని ఆరోపిస్తున్నారు. ఇలా స్థానిక ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతుంటే కనీసం ఆ దారిని పట్టించుకోవాలన్న ఆలోచన ఒక్కరైనా చేయకపోవడం దురదృష్టకరమంటున్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్ల కోసం వస్తూ, వెళు తున్న రాజకీయ నాయకులు తిరిగి సమస్యలు పరిష్కరించడానికి అటువైపుగా కన్నెత్తి చూసిన సందర్భాలు ఉండవని అంటున్నారు. కేవలం రాజకీయ నాయకులు పదవులకు ఇచ్చిన గౌరవాన్ని ప్రజల ప్రాణాలకు ఇవ్వడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఆ ఊరికి రోడ్డు నిర్మాణ పనులు నిర్వహించాలనే ఆలోచన అధికారులు మర్చిపోయారని ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు ఉపశమనం కల్పించాలన్న ఆలోచన అధికారులు గాలికి వదిలేశారు. ఇప్పటివరకు ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప, ప్రజల కష్టాలు మాత్రం అలాగే ఉండిపోతున్నాయని మొరపెట్టుకుంటున్నారు. ప్రభుత్వాలు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు ఆ రోడ్డును నిర్మాణం చేయాలని ఆలోచించనలో లేరని వాపోతున్నారు. రోడ్డు పొడవునా మొత్తం రాళ్ళు తెలి ఉన్నాయి. ఇరు గ్రామాలకు మధ్య ప్రయాణం చేసే పాదచారులు, వాహనదారులకు ఇబ్బందిగా ఉన్నది. కొత్త ప్రభుత్వం ఏర్పడితే రోడ్లు వస్తాయని ఆశతో బతుకుతున్న ఆదివాసీలకు ఇంకా అది కల గానే మిగిలి ఉన్నదనీ, ఇరు గ్రామాల్లో ప్రజల రాకపోకలకు ఈ దారి ప్రధానమైనదని చెబుతున్నారు. దారి సరిగా లేకపోవడం వల్ల వృద్ధులకు, పేషంట్లకు, బడికి వెళ్ళే బడి విద్యార్థుల, రైతులు మారిందని, కావున స్థానిక ఎమ్మెల్యే అధికారులు చొరవ తీసుకొని రోడ్డు ఏర్పాటు చేయాలని తుడుం దెబ్బ నాయకులు కోరారు,ఈ కార్యక్రమంలో బండారు సూర్యనారాయణ, వాసం పోలయ్య,కాంతారావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

